దాశరథి శతకము

శ్రీరస్తు.

దాశరథిశతకము

ఇది

మంగు వెంకటరంగనాథరావుగారి వలన
ముద్రించి ప్రకటింపబడియె.

ముద్రితకూర్పు 1000 ప్రతులు.

కాకినాడ.

1913

శ్రీ వేంకటేశ్వర విద్యాసాగర ముద్రాక్షరశాల.

వెల 0—1—0

శ్రీరస్తు.

శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః

దాశరథిశతకము.

శ్రీరఘురామచారు తులసీదళ దామశమ
క్షమాదిశృం। గారగుణాభిరామత్రిజగన్నుతశౌ
ర్యరమాలలామ। దుర్వారకబంధరాక్షస విరామ
జగజ్జనకల్మషార్ణవో। త్తారకనామభద్రగిరి దాశర
థీకరుణాపయోనిధీ॥ ౧. రామవిశాలవిక్రమపరా
జిత భార్గవ రామసద్గుణ। స్తోమపరాంగ నావిము
ఖసువ్రత కామవినీలనీరద। శ్యామకకుత్స్థవంశకల
శాంబుధి సోమసురారిదోర్బలో। ద్దామవిరామభ
ద్రగిరిదా॥ ౨. అగణితసత్యభాషశరణాగత పోష
దయాలసజ్ఝరీ। విగతసమస్తదోషపృథివీసురతోష త్రి
లోకపూతకృ। ద్గగనధునీమరందపదకంజవిశేషమ
ణిప్రభాధగ। ద్ధగితవిభూషభద్రగిరిదా॥ రంగదరా
తి భంగ ఖగరాజతురంగవి పత్పరంప రోత్తుంగత
మఃపతంగ పరితోషితరంగ దయాంతరంగ స

త్సంగధరాత్మజా హృదయసారసభృంగ నిశాచరా
బ్జమా। తంగశుభాంగభద్రగిరి దా॥ ౪. శ్రీదసనంద
నాదిముని సేవితపాద దిగంతకీర్తిసం। పాదితసుప్ర
సాదభవపాశవిభేద విషాదవల్లికా। చ్ఛేదధరాధి
నాథకుల సింధుసుధామయపాదనృత్తగీ। తాదివినో
దభద్రగిరి దా॥ ౫. ఆర్యులకెల్ల మ్రొక్కి వినతాంగు
డనై రఘునాథ భట్టరా। చార్యులకంజలెత్తి కవి స
త్తములన్ వినుతించి కావ్యసా। కల్యము నర్వ నొ
క్కశతకంబొనగూర్చి రచింతు నేడు తా। ర్పర్యము
నన్ గ్రహింపుమిది దా॥ ౬. మసగొనిరేగుపండ్లను
సమౌక్తికముల్ వెలబోసినట్లు దు। ర్వ్యసనము జెంది
కావ్యము దురాత్ములకిచ్చితి మోసమయ్యెనా। రస
నకు బాతవృత్తిసుకరంబుగ జేకురునట్లు వాక్సుధా।ర
సములు చిల్కపద్యముఖరంగమునందు నటింపవ
య్యసం। తసముసు జెందిభద్రగిరి దా॥ శ్రీరమణీ
యహారయత సీసుకుమాభ శరీరభక్తమం। దారవి
కారదూరపరతత్త్వ విహార త్రిలోకచేతనో। ద్ధార
దురంత పాతకవితానవిదూరఖరాదిదైత్యకాం। తా
రకుఠారభద్రగిరి దా॥ దురితలతాలవిత్ర ఖరదూష

ఱకాననవీతిహోత్రభూ । భరణకళావిచిత్రభవ
బంధవిమోచనసూత్రచారువి । స్ఫురదరవిందనే
త్రఘనపుణ్యచరిత్రవినీలభూరివా । ర్ధరసమగాత్ర
భద్రగిరి దా॥ కనకవిశాలచేలభవకాననశాతకుఠా
రధారసజ్జనపరిపాలశీలదివిజస్తుతసద్గుణకాండకాం
డకాండజసం । జనితపరాక్రమక్రమవిశారదశారద
కందకుందచం । దనఘనసారసారయశ దా॥౧౦॥
శ్రీరఘువంశతో యధికిశీతమయూఖుడవైననీప
వి । త్రోరుపదాబ్జముల్వికసితోత్పలచంపకవృత్త
మాధురీ । పూరితవాక్ప్రసూనములబూజలొనర్చె
ద జిత్తగింపుమీ । తారకనామభద్రగిరి దా॥౧౧॥ గురు
తరమైనకావ్యరసగుంభనకబ్బురమందిముచ్చు
ల్కరసులమాడ్కి సంతసిలజాలుదురోటుశశాంక
చంద్రికాం । కురములకిందుకాంతమణికోటిస్రవిం
చినభంగివింధ్యభూ । ధరమునజాలునేశిలలు దా॥ త
రణికులేశ నాయెడల దప్పులు గల్గిననీదునామస ।
ద్విరచితమైనకావ్యముపవిత్రముగాదెవియన్నదీజ
లం । బరయుచువంకయైనమలి నాకృతిబాఱినదన్మ
హత్వముం । దరమెగణింపనెవ్వరికి దా॥ అజునకు

చంద్రుడవయ్యునన కాములకుం బరతత్వమయ్యునె|
ద్విజమునికోటికెల్లకుల దేవతవయ్యుదినేశ వంశ
భూభుజులకు మేటివయ్యుబరిపూర్ణుడవై వెలుగొం
దుబక్షిరాడ్ధ్వజమిము బ్రస్తుతించెదను దా॥ పండిత
రక్షకుండఖిలపాపవిమోచనుడబ్జసంభవా| ఖం
డలపూజితుండు దశకంఠ విలుంఠ నచండకో
దండకళాప్రవీణుడవుతావకకీర్తివధూటికిత్తుమాపం
డలు గాగనాకవిత దా॥౧౦॥ శ్రీరమసీతగాగనిజసే
వకబృందమువీరవైష్ణవా| చార్యజనంబుగాగవిరజా
నదిగౌతమిగావికుంఠము| న్నారయభద్రశైలశిఖ
రాగ్రముగా నెలకొన్న చేతనో| ద్ధారకుడైనవిష్ణు
డవు దా॥ కంటినదీతటంబు బొడగంటినిభద్రనగా
ధివాసమున్| గంటినిలాతనూజనురుకార్ముకమార్గణ
శంఖచక్రము| ల్గంటినిమిమ్ములక్ష్మణునిగంటికృతా
ర్థుడనైతి నోజగ| త్కంటకదైత్యనిర్దళన దా॥ ౧౨.

హలికునకున్ హలాగ్రమున నర్థము చేకు
రుభంగిదప్పిచే| నలమటజెందువానికిసురాపగలో
జలమబ్బినట్లుదు| ర్మలిన మనోవికారి యగు
నన్నొడగూర్చినీయెడం| దలపుఘటింపజేసితివిదా॥

కొంజకతర్కవాదమనుగుద్దలి చేబరతత్త్వభూస్థ
న్ । రంజిలద్రవ్వి గన్గొనిన రామనిధానము నేఁడుభ
క్తిసి । ద్ధాంజన మంద్రహస్తగతమయ్యె భళీయన
గామదీయహృ । త్కంజమునన్వసింపుమిక దా॥౧౯
రాముఁడు ఘోరపాతకవిరాముఁడు సద్గుణకల్పవల్లి
కా । రాముఁడు షడ్వికారజయరాముఁడు సాధుజ
నావనవ్రతో । ద్దాముఁడు రాముఁడే పరమదైవము
మాకనియెంచియుంటికెం । దామరలేభజించెదను
దా॥౨౦. చక్కెరమాని వేముదినజాలనికైవడిమా
నవాధము । ల్పెక్కురు బక్కదైవముల వేమరుగొ
ల్చెదరట్లు కాదయా । మ్రొక్కిననీకు మ్రొక్కవ
లె మోక్షమొసంగిననీవయీవలెన్ । దక్కిననమా
టలేమిటికిదా॥౨౧. రాకలుషంబులెల్ల బయలంబడ
ద్రోచినమాకవాటమై । ఢీకొని ద్రోచునిక్కమని
ధయుతు లెన్న దదీయవర్ణనల్ । గైకొనిభక్తిచేసు
డువగానరుగాకవిపత్పరంపరల్ । డాకొను నేజగ
జ్జనుల॥ ౨౨. రామహరేకకుత్స్థకుల రామహరేర
ఘురామరామశ్రీ । రామహరేయటంచుముదిరం
జిల ఘేరిగళంబులీలనీ । నామముసంస్మరించిన జనం

బుభవంబెడ బాసితత్పరం। ధామనివాసులౌదురట
దా॥ ౧౩. దారుణపాతకాబ్ధికిసదాబడబాగ్ని భవాకు
లార్తివి। స్తారదవానలార్చికిసుధారసవృష్టిదురంత
దుర్మతా। చారభయంక రాటవికిజండకఠోరకు
ఠారధారనీ। తారక నామముందలతుదా॥ ౧౪. హ
రునకునవ్విభీషణు నకద్రిజకుం దిరుమంత్రరాజ
మై। కరికిన హల్యకుంద్రుపదకన్యకునార్తిహరం
బుచుట్టమై। పరగినయట్టిమీపతిత పావననామము
జిహ్వపైనిరం। తరమునటింప జేయుమికదా॥ ౧౫.
ముప్పునగాలకింకరులు ముంగిటవచ్చినవేళ రోగ
ము। ల్గొప్పరమైనచోగఫముకుత్తుకనిండిన వేళ
బాంధవు। ల్గప్పినవేళ మీస్మరణగల్గునొగల్గదొ నా
టికిప్పుడే। తప్పక జేతున దాశ॥ ౧౬. పరమదయా
ని ధేపతితపావన నామహరే యటంచు। స్థిరమ
తులైసదాభజన సేయు మహాత్ముల పాదధూళినా।
శిరమున దాల్తుమీరటకు జేరకుడంచుయముండు
కింకరో। త్కరములకాన బెట్టునటదా॥ ౧౭. చ
క్కెరలప్పకుంమిగుల జవ్వనికెంపగురాకు మోవి
కింజొక్కపుజుంటితేనె యకుసొక్కిగనుంగొనతే

రుగాకనే। దక్కటరామనామ మధురామృత మానుటకంటె సాఖ్యమా। తక్కినమాధురీమహిమ దా॥ ౨౭. అండజవాహనిన్ను హృదయంబున నమ్మినవారి పాపముల్। కొండలవంటివైన వెసగూలి నశింపక యున్నె సంతతా। ఖండలవైభవోన్నతులు గల్గకమానునె మోక్షలక్ష్మికై। దండ యొసంగకున్నె తగ దా॥ ౨౮. చిక్కనిపాలపై మిసిమి జెందిన మీగడపంచదారతో। మెక్కినభంగి నీవిమల మేచకరూపసుధారసంబునా। మక్కువపల్లెరంబునన మానితదాస్యమనేటిదోయిటం। దక్కనటంచు జుర్రెదను దా॥ ౨౯. సిరులిడసీతపీడలెగ జిమ్ముటకున్ హనుమంతుడాలి సోదరుమనుమిత్రిసూతి దురితంబులుమానుప రామనామము। గుణపలిర్ప మానవులగావగబన్ని నవజ్రపంజరోత్కరముగ దా భవన్మహిమ దా॥ ౩౦. హలకులిశాంకుశధ్వజశరాసనశంఖరథాంగకల్పకోజ్జ్వలజలజాత రేఖలను సాంకములైగనుపట్టుచున్న మీ। కలిత పదాంబుజద్వయము గౌతమపత్ని కొసంగినట్లునా। తలపున జేర్చిగావగదె॥ జలనిధిలోనదూటికులశైలములమీటిభ

రిత్రికోత్తమున । బలవన్మహాటిరక్కసునియంగముగి
టిబలీంద్రు నిన్ రసా । తలమున మాటిపాథఃపకడం
బము హాల్చిన మేటి రామునా । తలపున నాటి రావ
గదే దా॥ 3౧. ఖండనభీము డార్తజనబాంధవుఁడు
జ్వలబాణతూణకో । దండకలాప్రచండభుజతాండ
వకీర్తికి రామమూర్తికిన్ । రెండవసాటిదైవమిక లే
డనుచుంగడగట్టి భేరికా । డాండడడాండడాండ
నినదంబుల జాండము నిండ మత్తవే । దండము నెక్కి
చాటెదను దా॥ 3౨. అవనిజకన్నుదోయి తొగలం
దు వెలింగెడు రామ జానకీ । కువలయనేత్ర గబ్బిచను
గొండలనుండు ఘనంబు మైథిలీ । నవనవ యౌవనం
బను వనంబునకున్ మదదంతి వీవెకా । తవిలిభజింప
నెల్లపుడు దా॥ 33. ఖరకరవంశజా విను మఖండిత భూ
తపిశాచఢాకినీ । జ్వరపరితాపసర్ప భయవారక మై
న భవత్పదాబ్జ వి । స్ఫురదురువజ్రపంజరముఁ జొచ్చితి
నీ యెడ దీనమానవో । ద్ధరబిరుదాంక ఏమఱకు దా॥
3౪. జుఱ్ఱెద మీ కథామృతము జుఱ్ఱెద మీపదకంజతో
యమున్ । జుఱ్ఱెద రామనామమున జొబ్బిలుచున్న
సుధారసంబు నే । జుఱ్ఱెద జుఱ్ఱు జుఱ్ఱుకొను రుచుల్ గను

పారిపదంబుగూర్చవే। తజ్ఞులతోటి పొత్తిడక దా॥
౩౨. ఘోరకృతాంతవీరభటకోటికి గుండెదిగుల్దరి
ద్రదతా। కారపిశాచసంహరణ కార్యవినోద వికుం
ఠమందిర। ద్వారకవాటభేదినిజ దాసజనావళికెల్ల
ప్రాపునీ। తారకనామమెన్నుకొన దా॥ ౩౩. విన్న
పమాలకించు రఘువీర నహి ప్రతిలోకమందు నా
కన్న మహాత్ముడుం బతితకల్మషదూరుడు లేడునా
కువి। వ్యన్నతనీవెజీవనము దా॥ ౩౪. పెంపునతల్లి
వై కలుషబృందసమాగమ మొందకుండ। రక్షింప
నుతండ్రివైమదివసించుచు రాధిజరోగమున్శివా।
రింపనునొజ్జవై కృపఘటించిపరంబున గానిపింప।
సొంపడరింపనీవెగతి దా॥ ౩౫. కుక్షినజాండపంక్తు
లొనగూర్చి చరాచర జంతుకోటిసం। రక్షణచే
యుతండ్రివివరంబరనేతనయుండ నైననా। పక్షము
నిల్చిగావలదె పాపములెన్ని యొనర్చినంజగ। ద్ర
క్షకకర్తనీవెగద దా॥ ౩౬. గద్దరియోగిహృత్కమల
గంధరసానుభవంబు జెందు పె। న్నిద్దపుగండు తే
టి ఘనదోసుతగొంగలి పంజరంబునం। ముద్దులుగు
ల్కురాచిలుకముక్తినిధానము రామరాగదే। తద్ద

యునేడునాకడకుదా॥ ౪౨. కలియుగమర్త్యకో
టినినుగన్గొనరానివిధంబొభక్తవ। త్సలతవహింప
వోచటులసొంపరిపద్దశవార్ధిగ్రుంకుచో। బిలిచి
నబల్కవింతమును వేసరునిట్లవెరాకుగాకనీ। తల
పునలేదెసీతచెర దా॥ ౪౩. జనవరమీకథాళివినసైప
కకర్ణములందుఘంటికా। నినదవినోదముల్సలుపునీ
చునకుంవరమిచ్చినావని। స్సనయమునమ్మికొల్చి
నమహాత్ములకేమియొసంగెదోసనం। దనసుతమా
కొసంగుమదిదా॥ ౪౪. పాపముసొర్దువేళ పణపన్న
గభూమిభయజ్వరాదులం। దాపదనొందువేళ భ
రతాగ్రజమిమ్ముభజించువారికిం। దాప్రుగనీవుదమ్ము
డిరుపక్కియలన్ జనిలెప్పి పత్తిసం। తాపముమాన్పి
కాతురటదా॥ ౪౫. అగణితజన్మకర్మదురితాంబుధిలో
బహుదుఃఖవీచిక। దెగపడినడలేకజగతీధవనీపద
భక్తినావచే। దగిలితరింపగోరితిబదంపడనాడుభ
యంబుమాన్పవే। తగదవిచిత్రమందిడక దా ॥౪౬.
నేనొనరించుపాపముల నేకములైనను నాదుజిహ్వా
కుం। బానకమయ్యెనీపరమపావన నామముపొం
టిచిల్కరా। మానసుగాత్రమున్నటంచమాటకునద్దు

తిజెన్నెగాఫ్రుసం। దానొనరింపగోరెదను దా॥ పరధ
నము లార్జించి పరభామలనంటి పరాన్నమబ్బినన్ ము
రిసి మొకానెమిసిగిన మోహ మెఱుంగదు మానసం
బుదు। స్థిరమిది కాలకింకరగ దాహతిపాల్పడనీక
మున్నునే। తరిపరి జేర్చి కాచెదవొ దా॥ చేసితి ఘో
రకృత్యముల జేసితి భాగవతాపచారముల్। జేసితి
నన్యదైవముల జేరి భజించిన వారిపొందునే। జేసి
నేరముల్ వలది చిక్కులబెట్టకుమయ్యయయ్యయ్యో
నీ। దాసుడనయ్య భద్రగిరి దా॥ పరులధనంబు బా
చి పరభాములజూచి హరింపగోరుచు। గ్గురుతరమా
ననంబునెపు డొంగనుబట్టి నిరూఢదాస్యవి। స్ఫురిత
వివేకపాశముల జుట్టి భవచ్చరణంబు నేమరు। త్తరు
వున గట్టివేయగదె దా॥ ౫౦. నలలిత రామనామజ
ప సార మెఱుంగను కాశికాపురీ। నిలయుడ గాను
మీచరణనీరజ రేణుమహాప్రభావముం। దెలియనహ
ల్యగాను జగతీధవసూనుసత్యవాక్యముం। దలపగ
రావణానుజుడ గాను భవిష్యలాసముం। ప
లచినుతింపనాతరమె దా॥ ౫౧. పాతకులైనమీకృప
కు పాత్రులుగారెపలంబి చూడజ। టాత్రికి గొల్లవా

వనను రాతికిరాజసుఖంబుగల్గెను । ధాత్రికిబుత్త్రి
మచ్చె కపిచేతమహాత్త్వము నొందెగాత్రసం॥ పాతక
మెట్టివాలకుదా॥ హామత పాతకవ్రాయముమాన్ప
నగణ్యము చిత్రగుప్తులే । మేమనివ్రాసెదరో శమ
ను డేమివిధించునో కాలకింకర । స్తోమముపచ్చ
టే మొవిన జొప్పడదింతకు మున్నె యీనదం । తా
మదియెట్లుగాచెదవో దా॥ ౪౨. దానసుపుష్టమాశ
రిరి దాశితయామతి నేలినావని । దానవదానునా
గుహాలుడు దావక దాస్యమొసంగినావునే । జేసిన
పాపమారసుతచేసిన కావదెకావవయ్యనీ । దాసు
లలోననే గణకదా॥ ౪౩. దీక్షవహించినాకొలదిదీ
నుల నెందరిగాచితో జగ । ద్రక్షకమున్ను నాయువ్రి
వద రాజితనావలంబిసన్తనే । యక్షయమైనవ
ల్వాలిడి తక్కటినా మొరనాలకింపవు । త్ర్యక్షము
గావదేమిటికి దా॥ నీలఘనాభమూర్తివగు నిన్ను గ
నుంగొనగోరి వేడినం । జాలము సేసెదా గెవ్వ
సంస్తుతికెక్కిన రామనామమే । మూలము దాచు
కోగలుగు మూర్తి వాసివిషాకమూలకు । ధ్వాలము గా
జనవా యొడల దా॥ వలపుహరాకు భక్తజనవత్సలనీ

చరితంబువంపుగా। పలుమఱురామునీబిరుదుపద్యము
వంటిదిగాపహారకే। పలుమఱువానకుమ్మరిత వా
ర్ధికిదెప్పగాముసంబులో। పలుకుమొకానపంతిర
ము దా॥ ౮౭. తప్పులెఱుంగ లేక దురితంబులుజేసితి
నంటినీపుకూ। యప్పరమేశునంటినిక నన్యులన
న్నుమనంటునన్నినీ। కొప్పిదమైన దాసజనులొప్పిన
బంటుకుబంటునంటినా। తప్పులకెల్లనీవెగతిదా॥ ౮౮
ఇతడుదురాత్ముడంచు జనులెన్నగనాఱడి గొంటి
నేనెపో। పతితుడనంటి దప్పతిత పావనమూర్తివి నీ
వుగల్గనే। నీతులవేడనంటి నికనిచ్చిన నిచ్చుప
రంబొసంగుమీ। యతులిత రామనామ మధురా
మృతపానినిరంతరంబుహృ।ద్గతమనిసమ్మిగొల్చెద
నుదా॥ ౮౯. అంచితమైననీదు కరుణామృత సార
మునాదుపైని బ్రో। క్షించితివేనిచాలు బాప నిరసించెద
నాదురితంబులెల్లదూ। లించెదవైరి గర్వమెడలిం
చెదగోర్కుల నీదుబంటనై। దంచెదగాలకింకరు
లదా॥ ౯౦. జలనిధులేడునొక్కమొగి జక్కికిదె
చ్చెశరంబురాతినిం। పలుగజేసెనాతినిబదాబ్జప
రాగము నీచరిత్రముం। జలజభవాదినిర్జరులు స

న్నుతిసేయగలేరు యేరికిం। దలపనగణ్యమయ్యె యిదిదా॥ ౬౧. కోతికిశక్యమాయె సురకోట్లను గెల్వను గెల్చెనౌ నిజం। బాతని మేన శీతకరుడట్టి దవానలుడౌట యింతయూ। సీతపతివ్రతామహిమ సేవకుభాగ్యము మీకటాక్షముం। దాతకుశక్యమా పొగడదా॥ ౬౨. భూపతిరామ రామ రఘుపుంగవరామ త్రిలోకరాజ్యసం। స్థాపన రామ మోక్షఫలదాయకరామ మదీయ పాపముల్। పాపగదయ్య రామనిను బ్రస్తుతి చేసెదనయ్య రామసీ। తాపతి రామభద్రగిరిదా॥ ౬౩. నీసహజంబుసాత్వికము నీవిడిపట్టు సుధాపయోధిప। ద్మాసనుడాత్మజుండుగ మలాలయనీప్రియురాలునీకుసిం। హాసనమిద్ధరిత్రిగొడుగాక సమక్షులుచంద్రభాస్కరుల్। నీసుతల్పమాదిఫణి నీదిసమస్తము గొల్చినట్టినీ। దాసులభాగ్యమెట్టిదయదా॥ ౬౪. చరణము సోకినట్టి శిలజవ్వనిరూపగు టొక్కవింతను। స్థిరముగనీటిపైగిరులు తేలినదొక్కటి వింతగానమీ। స్మరణదనర్చుమానవులు సద్గతిజెందినదెంతవింతయా। ధరను ధరాత్మజారమణదా॥ ౬౫. దైవము తల్లిదండ్రివగు

పాతగురుండు సఖుండు నిన్నె కా। భావనసేయు
చున్న తరిభావములెల్ల మనోవికారముల్। ద్వాపిటు జే
యుచున్న వికృపామతివైసనుగావుమీజగ। త్పావన
మూర్తిభద్రగిరిదా॥ ౬౬. వాసవరాజ్యభోగ సుఖ
వార్ధిని నేలుప్రభుత్వమబ్బినా। యాసకు మేరలేదు
కనకాద్రిసమాన ధనంబుగూర్చినం। గాసును వెం
టరాదు కనికానక చేసినపాపపుణ్యముల్। వీసర
బోవనీకుపదివేలకు జాలుభయంబునొల్లనీ। దాసు
నిగాగ నేలుకొనుదా॥ ౬౭.

సూరిజనుల్ దయాపరులు సూనృతవాదుల
బుధమానవుల్। వీరపతివ్రతాంగనలుగోవులు వేద
ములుర్విహీ। భారముదాల్పగా జనులు పావనమైన
పరోపకారని। తార్కమెయుంగ లేరకటదా॥ ౬౮.
పెటపెటనుకర్కగంబమున భీకరదంతనఖాంకుర
ప్రభా। పటలముగప్పనుద్భవిలిఖండనవిధి నృసిం
హాభీకర। స్ఫుటపటుశక్తిహేమక శిపున్విదళించి
సురారిపట్టిసం। తటగృపజూచితీవెకదదా॥ ౬౯. ప
దయుగళంబు భూగగనభాగములన్ వెసనాదివి
క్రమా। స్పృథమునసచ్చలింద్రినాక పాదమునంద

ట్టు భవమోహమదద్విరదాంకుశంబునం। పద
లకోటారు కోరికెలపంటవహారిపు రాజరాజిలో।
పలుసు జయించుత్రోవవిపదబ్ధికి నావగదాసదాభ
వ। త్పదముల నామసంస్మరణ దా॥ ౭౦. దురితలతా
నుసారిభవ దుఃఖకదంబము రామనామభీ। కరత
రహేతిచేదెగివ కావకలైచన కుండనేర్చునే। దరి
కొనిమండు చండశిఖి దారొఁకనినన్ శలభాదికీ
టకో। తక్రమములు లీనమైచన వెదా॥ ౭౧. హరిప
దభక్తినింద్రి యజయాన్వితుడుత్తము డింద్రియం
బులు। స్మరువక నిల్వనూది ననుమధ్యము డింద్రియ
పార వశ్యుడై। పరగిన చోనికృష్టుడని పల్కఁగదుర్మ
తినైననన్ను నా। దరమున నెట్లుగాచెదవో దా॥ ౭౨
వనకరిజిక్కెఁ మైనసకు వాచవికింజెడి పోయెమీను
తా। వినికినయించె బిల్వగను వేమరుజెందెను నీళ్ల
బావిలో। మునిగిన శించదేటిదర మాధరనింద్రియ
పంచకంబునుం। దనమున మీరనేటికిని దా॥ ౭౩. క
రములు మీకు మ్రొక్కిడ గన్నులు మిమ్మునెచూ
డజిహ్వామీ। స్మరణదనర్పవీనులు భవత్కథలన్వీను
చుండనాసమీ। యరుతన బెట్టుపూసరులకాసకొ

నంబరమార్థసాధనా। క్రూరమతి జేయవేకృపను దా॥ ౭౪ చిరతరభక్తినొక్కతుల సీదళ మర్పణ సేయువాడుఖే। చరగరుడోరగప్రముఖ సంఘము లోవెలుగున్ సదాభవ। త్స్ఫురదరవిందపాదముల బూజలొనర్చిన వారికెల్లత। త్పదమరచేతిధాత్రిగ దదా॥ ౭౫. భానుడుదూర్పు నందు గను పట్టిన పావకచంద్రతేజముల్ద్రిలీ నత జెందుకైవడివిలీ నముగాక భవత్పదాంబుజ। ధ్యానము సేయుచో టు బరదైవమమర్చి వెలుంగనేర్చునే।దానవగర్వసం హరణదా॥ ౭౬. నీమహనీయతత్త్వరస నిర్ణయబోధ కథామృతాబ్ధిలో। దానునుగ్రుంకులిడకవృథా త నుకష్టముజెందిమానవుం। డీమహిలోనితీర్థముల నెట్లుమునింగినదుర్వికారహృ। త్తామసపంకముల్విడు ను దా॥ ౭౭. కాంచనవస్తుసంకలితకల్మషమబ్బి పుటంబుపెట్టివా। రించెడిరీతినాత్మనిగుడించిన దుర్దమదుర్మదత్రయం। బంచితపూర్వభక్తదహనార్చిదగుల్పక బాయునేకన। తా॥ాంచన కుండలాభర ణ దా॥ ౭౮. నీసతిపెక్కుగల్మిలిడ నేర్పరిలోకము కల్మషంబుగా। నీసుత సేయు పావనము నిర్మలకా

ర్వధురీణ దక్షుడై। నీసుతుడిచ్చునాయువును ని
న్ను భజించిన నబ్బకుండునే। దాసులకీప్సితార్థము
లు దా॥ ౨౮. వారిజపత్రమందిడిన వారివిధంబున
వర్తనీయమం। దారయరొంపిలోన దనువంటని
కుమ్మర పుర్వురీతిసం। సారమునన్మెలంగుచు విచార
గుడై పరమొందుగాదెస। త్కారమెరింగి మానవు
డు దా॥ ౨౯. ఎక్కడితల్లితండ్రి సుతులెక్కడివా
రు కళత్రబాంధవం। బెక్కడ జీవుడెట్టితను వెత్తి
నబుట్టుచు బోవుచున్నవా। డొక్కడె పాపపుణ్య
ఫల మొందిననొక్కడె కానరాడువే। రొక్క
డు వెంటనంటిభవ మొల్లనుయీకృప జూడవయ్యా
నీ। తక్కరిమాయలందిడక దా॥ ౩౦. చేరిసినకా
యముల్ ముదిమి తోచినజూచి ప్రభుత్వముల్ సిరు
ల్। మెరుపులుగాగజూచి మరిమేదినిలో దమతో
టివారుముం। దరుగుటజూచితానుదెగునాయువె
రుంగక మోహపాశముల్। దరగని వారికేమిగతి
దా॥ ౩౧. సిరిగలనాడుమైమరచిచిక్కిననాడుదలం
చిప్రొక్కుముం। బొరిబొరిసేయునైతినని పొక్కినగ
ల్గునెన్నెపివిసెట్టిపె। గెరలిన వేళ దప్పిగొని గిడగునే

ళ జలంబు గోరితత్తరమున ద్రవ్వనంగలదె దా॥

జీవనమింక బంకమునజిక్కిన మీనప రెఘాధ
రాంబుధా । రావహాషరౌనదిం జెలగినట్టుదమంబున
గ్రుంకిపాపముల్ । తావల మైనమత్త్యఁడురు తాప
భవాబ్ధిదరించువాడయా । తావక దాస్యపోతము
న దా॥ ౯౪. సరసుని మానసంబును రసజ్ఞుడెఱుం
గును ముష్కరాధముం । డెఱిగిగ్రహించువాడె
కొల నేకని వాసముగాగపద్మపరం । బరయగ నేర్చు
చోటు నికచాబ్జమరందర సైకసౌరభో । త్కరము
మిళింద మెందుకిరియదా॥ ౯౫. నోచినతల్లికిప్పు
హిదసూభవుడొకఁడెచాలుమేటిచే । జాచనివా
డు వేరొకడుజాచిన లేదనకిచ్చువాడునో । రాచి
నిజంబెకాని పలుకాడనివాడురణంబులోన మేన్ ।
దాచనివాడెభద్రగిరిదా॥ శ్రీయుత జానకీరమణ
చిన్మయరూపర మేశ రామనా । రాయణపాహిపా
హియనిప్రస్తుతిజేసితినామనంబునం । బాయకని
ల్చినీప్రజివి పాటనముండగజేసినతత్కృపా । పాయ
ఫలంబునాకియవెదా॥ ౯౭. ఎంతటి పుణ్యమోశబ
రి ఎంగిలి గొంటివి వింతగాదెనీ । మంతన మెట్టిదో

యుడుత మేనకరాగ్రనఖాంకురంబులన్। సంత
సమంద జేర్చితివి సత్కులజన్మములేమిలెక్కవే।
దాంతము గాదెనీమహిమ దా॥ ౯౭. బొంకనివా
డెయోగ్యుడని బృందములెత్తినచోట జిహ్వనుం।
జంకనివాడెజోదురభసంబున నర్థికరంబుసాచినం
గొంకనివాడెదాతమును గొల్చిభజించినవాడెపో
సిరా॥ తంకమనస్కుడెన్నగను దా॥ ౯౮. భ్రమ
రము కీటకంబుగొని పాల్పడిఝాంకరణోపకారి
యై। భ్రమరముగానొనర్పనని పల్కుట జేసిభ
వాదిదుఃఖసం। తమ మెడలించిభక్తజనితంబగుజీవు
ని మీస్వరూపత।త్వమెభజియించు లేమరుదుదా
॥ ౧౦౦. తరువులుపూచికాయలగుతత్కుసుమంబు
లుపూజకౌభవ। చ్చరణము సోకిదాసులకు సారము
లైధన ధాన్యరాసులై। కరిభట ఘోట కాంబరని
కాయములై విరజానదీసదు।తక్కరమొనరించు చి
త్రమిదిదా॥ ౧౦౨. పట్టితిభట్టరార్య గురుపాదము
లిమ్మెయి నూర్ధ్వపుండ్రముం। బెట్టితిమంత్రరాజమె
ద బెట్టితిన య్యమ కింకరాళికిన్॥ గట్టితి బొమ్మమీ
చరణ కంజములందు దలంపుబెట్టిపో। దట్టితిపాప

కంజములదా॥ ౧౦౨. అల్లనలింగమంత్రిసుతుఁడత్రి
మ గోత్రజుఁడాదిశాఖికం । చర్లకులోద్భవుండన
బ్రసిద్ధుఁడనైభవదంకితంబుగా । నెల్లకవుల్ నుతింపర
చియించితిగోపకవీంద్రుఁడన్ జగ । ద్వల్లభమీకుదా
సుఁడను దాశరథీకరుణాపయోనిధీ॥ ౧౦౩

దాశరథీశతకము.

సంపూర్ణము.

గోదావరి జిల్లాకాకినాడనగరం మసీదువీథి నెం 1862వ యింటియందుంచబడిన శ్రీ వేంకటేశ్వర విద్యాసాగరప్రెస్సునందు 100రకముల హిందూస్త్రీల పాటలుకథలు, దండకములు పెద్దచ్చుశతకములు వగైరా అనేకరకములు తెలుగుగ్రంథములు సరసహౌః ధరలకువిక్రయించబడును. ప్రొప్రయిటరు మంగు వెంకటరంగనాథరావు.

శా॥ గోవిందుడనజానకీప్రియుడనంగొల్వుం
డిశేషాద్రిపై। బ్రాహ్మణ్యంబునమంగతోబ్రియకో
పంబందితత్ప్రీతిగా। దేవిన్మిక్కిలి గారవించి క
రుణాందేలించు శ్రీనాయకుం। దేవేశన్నుబ్రోచు
చుండు సకలాభీష్టప్రదుండై ధరన్॥ ౧. చ॥ హరిక
లికాలమర్త్యులకునైప్రభవించి ప్రసన్నమూర్తియై
పరమకృపందురాత్ములను బాపుల గోపులబాలఘా
తులన్। శరణనికొండలెక్కితను సాగిలుభక్తజనా
ళిబ్రోచు శ్రీతిరుపతి వేంకటేశ్వరు విధిప్రముఖా
ర్చితుసేవ జేసెదన్॥ ౨. చ॥ వరదుడవైకృతన్ దివి
జవందితదేవితను రంగశాయివై। పరమకృపాకటా
క్షమున ద్వాపరవేళజగత్ప్రభుండవై। నరులకు
వాంఛితార్థములనంతములిచ్చిన కల్పవల్లిశ్రీ। హ
రికలివేళ వేంకటవిహారివి యౌటనిన్ భజించెదన్॥
చ॥ శరణనుమాత్ర రాఘవుడు సర్వజనంబులబ్రో
చుమాడ్కిని। ధరకలివేళపాతక శతంబొనరించి
నరాధులైనశ్రీ। గిరివసియింపజూడమది గీర్తనజే
యసుపుత్రి వేరిడన్। కరివరునేలునట్లు దయగా
చురమాపతినిన్ భజించెదన్॥

ప్రచురపత్రిక.

శ్రీస్కాందమహాత్మ్యము సంస్కృతం ప్రతిపదార్థముతోను శివానందలహరి భామవేషకలాపము పెద్దకుశలవకథ అధ్యాత్మరామాయణము నలచరిత్ర హరిశ్చంద్ర విశ్వగుణాదర్శము శశిరేఖాపరిణయము సింహాచలక్షేత్రమహాత్మ్యము పద్మనాభక్షేత్రమహాత్మ్యము యివి వచనములుగా ముద్రించి విక్రయించుచున్నారము.

మాగువెంకట రంగనాథరావు

కాకినాడ, పత్రివారివీధి

శ్రీవేంకటేశ్వర విద్యాసాగర ముద్రాక్షరశాల. కాకినాడ.